# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 20 మే, 2024 | పేజీలు : 4




రైస్‌మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు

మెయిన్‌లో...

# రాజ్యాంగం రద్దు చేస్తామన్న.. పార్టీ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలి



## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/కోదాడః కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు ఉద్యోగాలను భర్తీ చేస్తుందని ఆ దిశలోనే కసరత్తు మొదలు పెట్టిందని వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభ్రుల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతి నివాసంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం 400 సీట్లు ఇవ్వండి అంటూ ప్రచారం చేస్తున్న ప్రధాని మోడీ అభ్యర్థికి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ హక్కలను కాలరాసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు.ఆరు సంవత్సరాల పాటు పట్టభద్రులకు అండగా ఉండాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే మూడు సంవత్సరాల కాలంలోనే రాజీనామా చేసి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారని ధ్వజమెత్తారు. 2017 లో పల్లా డబ్బు,మద్యంతో గెలిచాడన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 370తో పాటు పలు జీవోలు తెచ్చి ప్రజలను కన్నీళ్లు పెట్టించిందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే కేసీఆర్ వేసిన నోటిఫికేషన్‌లని ప్రచారం చేస్తున్నారని,మరి రాష్ట్రంలో 7 లక్షల కోట్లు అప్పు ఎవరి ఖాతాలోదని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్న ఎందుకు జైలుకు పోయిండు మల్లన్నపై ఎన్ని కేసులు ఉన్నాయో వీటికి కారణం ఎవరో పట్టభద్రులకు తెలుసు అన్నారు.అమ్మ సోనియమ్మ,రాహుల్ గాంధీ,మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను అన్నారు. మూడు ఉమ్మడి జిల్లాలో 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని బలమైన క్యాడర్ కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. కార్యకర్తలు నిర్లక్ష్యం వహించకుండా పట్టభద్రులను కలసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత టు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలన్నారు.ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా ఈ నియోజకవర్గం నుండి బరిలో నిలిచిందని భారీ మెజార్టీతో గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు.ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జనశక్తి న్యూడెమోక్రసీ పార్టీలు మద్దతు ప్రకటించడం శుభపరిణామం అన్నారు. ఓటరు జాబితాను గ్రామస్థాయి వారీగా వేరు చేసుకుని ముమ్మర ప్రచారం నిర్వహించడంతో పాటు ఓటు వేసే విధానాన్ని చైతన్య పర్చాలన్నారు.నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఐక్యత ప్రశంసనీయమన్నారు.తీన్మార్ మల్లన్న కంటే కాంగ్రెస్ పార్టీ గొప్పదని రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే ఉమ్మడి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయాలి

గుర్తింపులేని పాఠశాలలకు అనుకూలంగా డిఇఒ ప్రకటన

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వెంకటేష్, రమేష్

వివరాలు మెయిన్‌లో...

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్



మెయిన్‌లో...

## రైతుల అభివృద్ధే లక్ష్యం

నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వారిపై చర్యలు

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మెయిన్‌లో...

## లబ్ధిదారులకు పట్టాలివ్వాలి : సిపిఐ



మెయిన్‌లో...

## వీధికుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండలం బుగ్గతండా గ్రామానికి చెందిన వాంకునావత్ కుమార్ శిల్పల కుమారుడు బాబు ఆదివారం ఉదయం ఇంటి వద్ద నిద్రిస్తున్న తరుణంలో వీధి కుక్క బాలుడిపై దాడి చేయడంతో బాలుడి ముఖం, చేతులు పై తీవ్ర గాయలు కావడంతో బాలుడి తల్లితండ్రులు హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా పలుమార్లు గ్రామంలో కుక్కలు పిల్లలపై దాడులు చేశాయని ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన ప్రయోజనం లేకపోయిందని ఇప్పటికైన కుక్కల బెరద నుండి తమను రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## భౌతిక దేహానికి ఎమ్మెల్యే నివాళులు



**ప్రజాపక్షం/ మాడుగుల పల్లి :** మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లపుదాసు కాంతయ్య భార్య పద్మ అకాల మృతి చెందారు . విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యు బత్తుల లక్ష్మారెడ్డి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. వారి వెంట మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, తోపుచర్ల గ్రామ మాజీ సర్పంచ్ లు మంగ యాదయ్య, గడ్డం చేంద్ర శేఖర్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, ఉప సర్పంచ్ మనమ్మ, శ్రీనివాస్ రెడ్డి, గున్రెడ్డి నాగి రెడ్డి , ఎర్రడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాసరెడ్డి, బొప్పని లక్షమయ్య, తదితరులు ఉన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం / మాడుగులపల్లి :** కులాల వారీగా జనాభా లెక్కలు తీసి బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తవిటి సైదులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. లేదంటే బీసీలు చూస్తూ ఉపేక్షించేది లేదని బీసీలమంతా ఏకమై ఉధృతమైన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాజన్నగూడెంలో యువతి అదృశ్యం



**ప్రజాపక్షం /నిడమనూరు :** మండల పరిధి రాజన్న గూడెం గ్రామంలో 23 సంవత్సరాల వయసుగల యువతి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది, నిడమనూరు ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న గూడెం గ్రామానికి చెందిన షేక్ కరిష్మా (24) ఈనెల 18న తమ గ్రామంలోనే తన స్నేహితురాలు పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై వస్తానని తల్లి షేక్ అనిఫకు చెప్పి శనివారం ఇంటి నుండి వెళ్లిన కుమార్తె ఆదివారం కూడా ఇంటికి రాకపోవడం తో పాటు గ్రామంలోనూ ఇతర గ్రామాల్లోని తమ బంధువుల ఇండ్లలో వెతికిన కూడా కరిష్మా సమాచారం తెలియకపోవడంతో కరిష్మా తల్లి అనిఫ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రశ్నించేవారికే పట్టం కట్టండి : కెటిఆర్



**ప్రజాపక్షం/ఆలేరు :** పట్టభద్రుల సమస్యలు పరిష్కారం ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డితోనే సాధ్యమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆలేరులో ఇమ్మడి గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, మాజీ ఎంఎల్‌ఎ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్‌లతో పాటుగా ఆయన హాజరై మాట్లాడారు. వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని మొత్తం 34 నియోజకవర్గాల్లో నాలుగు లక్షల 73 వేల మంది పట్టభద్రులు ఉన్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తే శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి పట్టభద్రుల సమస్యలు పరిష్కారం చేస్తారన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాల నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్సీ అభ్యర్థులు టిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. పార్టీ అభ్యర్థిగా గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 30 వేల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధ మాటలు చెప్పి యువకులను మోసం చేస్తుందన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడి ఇద్దరు కలిసి చదువుకున్న వ్యక్తులను సోమరిపోతులుగా తయారు చేస్తున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 11 వేల ఓటర్లు ఉండగా ప్రతి ఒక్కరికి కేంద్రం, రాష్ట్రం చేస్తున్న తప్పుడు ప్రమాణాలను వారికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చినందుకు ప్రశ్నించాలంటే ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం చైతన్యంగాల ప్రాంతం ప్రశ్నించే గొంతుకను గెలిపిస్తారని గతంలో మాజీ ఎమ్మెల్యే చెప్పారని అదే దృష్టిలో ఉంచుకొని వారి మీద నమ్మకంతో నన్ను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు గతంలో చేసిన తప్పు మళ్ళీ చేయకుండా ఉండి ఏకథాటిగా ప్రచారం చేసి వారిని గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లేశం, మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీను, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పరమేశ్వర్, పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం, రామ్ రెడ్డి, మోటకొండూరు జడ్పిటిసి వెంకట్ రెడ్డి, రచ్చ రామ నరసయ్య, కంతి మహేందర్, బక్క రాంప్రసాద్, లక్ష్మి ప్రసాద్ రెడ్డి, వెంకట పాపిరెడ్డి, కిష్టయ్య, సత్యనారాయణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ప్రజలకు దిక్సూచిగా ఉండాలి : మాజీ మంత్రి ఈటల



**ప్రజాపక్షం/ నల్లగొండ :** అతి తక్కువ కాలంలో ప్రజల చేత ఛీకొట్టించుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్ల దుకాణాలు ఓపెన్ చేసి ప్రభుత్వపరమైన ఆదాయాన్ని పెంచేదానికంటే వాళ్ళ ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచన చేస్తూ ప్రజలపై భారం మోపబోతున్నారని మాజీ మంత్రి,బిజెపి నేతన, మల్కాజి గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తరుపున ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఎవరు ఊహించని ఫలితం బిజెపికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 27వ తేదీన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఉప ఎన్నికకు ప్రేమేంధర్ రెడ్డి ని 100 ఓట్లకు ఒక్కరి చొప్పున, బూత్, మండల, జిల్లా, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలో బాధ్యులను నియామకం చేసి ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. చదువుకున్న యువత, ఉద్యోగులు, మేధావులందరూ మోడీ ని ఇష్టపడుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కూడా సంపూర్ణంగా బిజెపి ని గెలిపిస్తారని తెలుస్తుందని, అన్ని అవగాహన కలిగిన పట్టభద్రులు వారికి వారుగా ఓటు బిజెపి కి వేస్తాం అంటున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కుటుంబాలకు కుటుంబాలు పైరవులతో లంఛాలతో బిల్లులు చేయిస్తాన్నారని, అతి తక్కువ కాలం లో అతి ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పది సంవత్సరాలు కరువు ను ఒక్క సారే నింపుకోవాలని చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రజల కోసం తప్పక కొట్లాడుతుందన్నారు. పట్టభద్రులందరూ బిజెపి అభ్యర్థి ప్రేమేంధర్ రెడ్డి ని గెలుపించాలని కోరారు. రేవంత్ రెడ్డి హామీలు 6 గ్యారెంటీలు ఏ ఒక్కటి అమలయ్యే ఆస్కారం లేదని, ఆర్థిక వ్యవస్థ ఆ స్థితలో ఉందన్నారు. మీ మ్యానిఫస్టో ఏమైనా చిత్తు కాగితమా నీ జాగిరు కాదు.హామీలు అమలు చేయకపోతే ప్రజలు నీ భారతం పడతారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎం ఎల్ సి కాటేపల్లి జనార్దన్ రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, మాధగోని శ్రీనివాస్ గౌడ్, నూకల నరసింహారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, సాధినేని శ్రీనివాస్, కంకణాల నివేదిత రెడ్డి, శ్రీలత రెడ్డి, శ్రీదేవి రెడ్డి, పోతెపాక లింగస్వామి, గడ్డం మహేష్, గుండ్లపల్లి శాంతి స్వరూప్ తదితరులున్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం



**ప్రజాపక్షం / నార్కట్‌పల్లి :** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శమని సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోపుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఐఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం నిలబడిన ఏకైక నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని పేర్కొన్నారు. అలనాడు దేశంలోనే అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలుపొంది దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కులమతాలకు వ్యతిరేకంగా, బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేసే న ఘనత ఉందని చెప్పారు. నేడు కలుషిత రాజకీయాలు చేస్తూ, సమాజాన్ని అదో గతీ పాలు చేస్తున్న నేటి తరం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం గురించి తెలుసుకొని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్ గౌడ్, జాల యాదమ్మ, అర్థం శ్రీనివాస్, ఆమనగంటి నరేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. దున్నే వాడికి భూమి ఇవ్వాలని అనేక ఉద్యమాలు జరిపారని చెప్పారు. ఆయన చూపిన మార్గాన్ని నేటి కార్యకర్తలు నడుచుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్చంద్ర, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, శశిధర్ రెడ్డి, వరలక్ష్మీ , తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజాద్, అయూబ్, సీతారాములు, వినోద్‌నాయక్, సత్యనారాయణరావు, రొండి శ్రీనివాస్, సైదులు, అరుణ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లను ఆదుకున్న వారికే మా మద్దతు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఏ పార్టీ అయితే ప్రైవేటు టీచర్లను ఆదుకుంటారో వారికే వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంఎల్‌సి ఎన్నికలలో ప్రైవేటు టీచర్ల ఓటు బ్యాంకు దాదాపు 1,60,000 వరకు ఉంటుందని, ఎంఎల్‌సి గెలుపునకు ప్రైవేటు టీచర్ల ఓట్లు చాలా కీలకం అని ఎవరైతే మా సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తారో వారికే మా యొక్క ఓటు వేసి గెలిపించుకుంటామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలైన సంఘటన పట్టణంలోని నందిపాడు బైపాస్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా తుఫ్రాన్‌పేటకు చెందిన మెగావత్ భోజ్యా తన కుటుంబసభ్యులతో కలిసి టాటా ఏస్ వాహనంలో దామరచర్ల మండలం కల్లేపల్లిలో గల మైసమ్మకు మొక్కులు చెల్లించుకోని తిరిగి ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో పట్టణంలోని నందిపాడు బైపాస్ క్రాసింగ్ వద్ద స్పీడ్ బ్రేకులు ఉండడంతో వాహనం నెమ్మదించింది. ఈ సమయంలో వెనుక నుంచి కంటైనర్ వాహనం వేగంగా వచ్చి టాటా ఏస్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రాదంలో బోజ్యా, పూర్ణ, చరణ్, అనూషలతోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టణంలోని నవోదయ పాఠశాలలో 1995.. 96 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో అలరించారు. తమ జ్ఞాపకాలను ఒకరినొకరు నెమరువేసుకోని ఆహ్లాదంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, కరస్పాండెంట్ సూరె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు భిక్షపతి, వెంకట్ రెడ్డి, శివాజి, లక్ష్మీ , సత్యనారాయణ, విద్యార్థులు ప్రవీణ్‌కుమార్, ఆరిఫ్‌అలీ, ప్రభాకర్, కవిత, శ్రీనివాస్, జగదీష్, గౌస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు కామ్రేడ్ సుందరయ్య



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : ఆశయాలు ఆలోచనలే కాదు పేరులో కులం ప్రస్తావన ఉండకూడదని పుచ్చలపల్లి రాంరెడ్డి సుందర్‌రామిరెడ్డి సుందరయ్యగా పిలిపించుకున్న ఆదర్శప్రాయుడు కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు.ఆదివారం మండలంలోని గోపాలపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి గెలిచిన వారిని శాసనసభ, పార్లమెంట్ సభ్యులుగా అంటుంటా రని,పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల కోసం పోరాడిన ప్రజానాయకుడని తెలిపారు.1934లో వ్యవసాయ కార్మిక సంఘం పెట్టిన పేదపక్షపాతి అన్నారు.ప్రతి తెలుగువాడు తెలుసుకోవాల్సిన చరిత్ర సుందరయ్యదన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిద్దిల వెంకటయ్య,చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కాల్వ వెంకటేశ్వర్లు, వీర మల్లు,చిన్నసాయిలు, గుంటుపల్లి కోటేశ్వరరావు, రడపంగు నరసయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సైదులు, ఆంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆర్థిక చేయూత

ప్రజాపక్షం/నేరేడుచర్ల : మున్సిపాలిటి పరిధిలోని రాఘవేంద్ర మిల్లు సమీపంలో తమినాళనాడు నుంచి బతుకుదెరువు కోసం వచ్చి స్థిరపడి అనారోగ్యానికి గురై మృతిచెందిన గణేష్ సెట్టియార్ సతీమణి విజయకు లయన్స్ క్లబ్ వారు రూ.6500ల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పూర్వధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్, చిలక రాజు శ్రీనివాస్,జి. సైదిరెడ్డి, చిత్తం విశ్వానాథం, కొప్పుల రామకృష్ణ, కందిబండ హరిప్రసాద్,అరిబండి కిరణ్‌కుమార్,గడ్డం సతీష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవము జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎలుగూరి పాండుగౌడ్, గౌరవ సలహాదారులుగా వరపల్లి లక్ష్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ బిల్డర్స్‌కు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవ సభ్యులందరిని కలుపుకుని మనస్పర్ధలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వేణారెడ్డి సూచించారు.సమావేశంలో సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను మండలికి పంపాలి



ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధ్యాయ ,విద్యార్థుల, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావాలా ప్రశంసించే గొంతు కావాలో, కిరాయి గొంతు కావాలో పట్టభద్రులు తేల్చుకోవాలని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన నల్లగొండ పట్టణంలోని నాగార్జున కళాశాల, మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం, ఇండోర్ స్టేడియం, గ్రంథాలయంలోని పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తో కలిసి మీడియాతో మాట్లాడారు. 420 హామీలతో ఆరు గ్యారెంటీలతో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, డిసెంబర్ 9 గడువు దాటిందని, వంద రోజుల గడువు దాటిందని,150 రోజులు అవుతున్నా ఏ ఒక్క హామీని కూడా పూర్తి గా అమలు చేయలేదని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ క్యాలెండర్ వేస్తామని, నోటిఫికేషన్లు ,ఇస్తామని నిరుద్యోగ భృతి ఇస్తామని, టెట్ ప్రవేశ పరీక్షకు రుసుము తీసుకోమని, ఉద్యోగులకు డిఏ, పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. వీటిపై ప్రశ్నించే గొంతుకతో పాటు పోరాటం చేసే నాయకున్ని మండలికి పంపాలన్నారు. విద్యావంతులు, మేధావులు, పట్టభద్రులు, దీర్ఘంగా ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. సంక్షోభం తలెత్తినపుడు దారి చూపే నాయకుని ఎన్నుకోవాలి కానీ ప్రభుత్వానికి తొత్తుగా మారి అబద్దాలు మాట్లాడే నాయకుని ఎన్నుకోవద్దన్నారు. పెద్దల సభకు మోసగాళ్లను, దగాకోరులను పంపించవద్దన్నారు. ఎమ్మెల్సీగా గెలిస్తే తనకు వచ్చే జీతభత్యాలను నిరుద్యోగులు, పేద విద్యార్థుల కోసం ఖర్చు చేస్తానన్నారు. జీవో నెంబర్ 46 ను రద్దు చేసేంతవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, మందడి సైదిరెడ్డి, కొండూరు సత్యనారాయణ, భోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాసరెడ్డి, రేగట్ట మల్లిఖార్జునెడ్డి, యానాల ప్రభాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



ప్రజాపక్షం/గుండాల : పోరాటం, సేవాతత్వం, త్యాగాలతో కూడిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం, అనుసరణీయమని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం అంతా ప్రజా సేవకే అంకితం చేసిన ధన్యజీవి సుందరయ్య అని స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన మహోన్నతవ్యక్తి ఆయన అని ఆయన జీవితం నుండి పోరాటం, సేవ, త్యాగనిరతి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి. ఖలీల్, మహబూబ్, బాలయ్య, జ్యోతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం సోమవారం ఉదయం 9 గంటలకు నల్లొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ వార్డ్ ఇంచార్జి లు, మాజీ సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులంతా పాల్గొనాలని కోరారు.

## 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : పదవ తరగతి కలిసి చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. 2003 2004 దోమలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం నల్లొండ పట్టణంలోని లయన్స్ భవన్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ రావు, సుందర దేశీయులు, యాదయ్య, శోభారాణి, సంధ్యారాణి, దామోదర్ రావు, దేవేందర్, గిరిధర్ రావు, అలెక్స్, పూర్వ విద్యార్థులు పాల్గొని ఆ నాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## రాకేష్‌రెడ్డిని గెలిపించాలి



ప్రజాపక్షం/డిండి : నల్లొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఎంపిపి మాధవరం సునితజనార్ధన్‌రావు అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ కావాల్సింది అధికార స్వరాలు కాదని, దిక్కార స్వరాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలంటే, నిరుద్యోగ భృతి కావాలంటే ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్దాటి అయినటు వంటి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని మండల పట్టభద్రులను కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20072008 సంవత్సరంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించారు. ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యవతి, పద్మకుమారి, దూడ వెంకటేష్, మల్లేష్, పద్మారావు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి



ప్రజాపక్షం/గరిడేపల్లి : మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కూలీ సంఘాన్ని స్థాపించి పేదల జీవితంలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అన్నారు. తొలి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడిగా సైకిల్‌పై వెళ్లిన వ్యక్తి సుందరయ్య అన్నారు.కామ్రేడ్ సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని తాను చూపిన మార్గంలో ప్రజాపోరాటాలు చేయాల్సి అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో వీరయ్య, వీరారెడ్డి, సంతోష్, కుర్సిత్, నాగమణి, మట్టయ్య, రాములు, రమణ, అరవింద్ పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని,విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరణ ఫ్యాన్సీ మార్చంట్ అసోసియేషన్ భవనంలో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్ 7,13,17 బాలబాలికలకు నిర్వహించిన చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. చదరంగం ఆట విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు.ఎంతో మంది చెస్ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగు పర్చుకునేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చెస్‌లో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.అనంతరం అండర్ 7 బాలికల విభాగంలో శాన్వీకార్తీక, బాలుర విభాగంలో యజత్‌రెడ్డి, అండర్ 13లో పలుకల విభాగంలో అనంతలక్ష్మి ,బాలుర విభాగంలో కమల్‌తేజ్, అండర్ 17 బాలికల విభాగంలో దివ్యభవాని,బాలుర విభాగంలో సాయిశ్రీనిత్ రావులతో పాటు ఇతర విజేతలకు షీల్డ్‌లు ప్రధానం చేశారు.కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, లైన్స్‌క్లబ్ ట్రెజరర్ బెజగం ఫణి, లయన్స్‌క్లబ మెంబర్‌షిప్ చైర్మన్ ముద్ద భిక్షపతి యాదవ్, లింగారెడ్డి, వెంకటమురళి, ప్రసాద్, లోడే కవిత,కళ్యాణ్,సందీప్ పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు



ప్రజాపక్షం/గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సజ్జల వెంకటరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం వేణు అన్నారు.మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సజ్జల వెంకటరెడ్డి ఆదివారం మృతిచెందడంతో వేణు ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఉంచి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.నివాళులర్పి ంచిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క మట్టయ్య, యేడిపాల సత్యనారాయణరెడ్డి,కోడి మల్లయ్య,ఆవుల నాగయ్య,పోలంపల్లి సైదులు,అలుగుబెల్లి దేవిరెడ్డి,చామకూరి సుధాకర్,చామకూరి వెంకన్న,సజ్జల నాగిరెడ్డి,యేడిపాల అంకిరెడ్డి,బత్తిని ప్రశాంత్,షేక్ సైదులు,షేక్ సైదాపాషా, దొంతిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఎరా ఒరేయ్ అంటూ పలకరించుకునే చిన్ననాటి దోస్తులంతా 20 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకున్నారు. వారి కలయికకు చాడ జిల్లా పరిషత్ హై స్కూల్ వేదిక అయింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండురూ మండలంలోని చాడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200304 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట పరిచయ కార్యక్రమంతో మొదలయిన కార్యక్రమం వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. పాఠశాల మొత్తం తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండి ప్రవీణ్, ఎండి అన్వర్, డి.పాండు, ఎం.మచ్చేంధర్, ఎం.పాండు, బి.మల్లేష్, పి.కృష్ణ, పద్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ మండల పట్టబద్రులను కోరారు. ఆదివారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఒక విద్యావంతుడే ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని అన్నారు. ప్రజా సేవకుడిగా ఇప్పటికే ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ప్రజాసేవ చేయడం కోసం తన కున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేరుగా మాట్లాడి చొరవ తీసుకుంటాడని తెలిపారు. పట్టభద్రుల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సిద్దిపేట జిల్లాలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 108వ ఉచిత వైద్య శిబిరం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులను గురించిన అవగాహన వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మన శ్రీ ఆర్కే హాస్పిటల్ భువనగిరి పట్నం నందు స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ సమ్మర్ హాలిడేస్ నందు అతి తక్కువ ఖర్చుతో స్త్రీల కొరకు సర్జరీ సౌకర్యాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదర్శనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య



**ప్రజాపక్షం/సూర్యాపేట :** స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిరాండర నాయకుడు అమరజీవీ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుండే అంటరానితనం,కుల వివక్ష అసమానతలను సహించేవాడు కాదని కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన వారి తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరుకు కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్పన సామాజిక స్పృహ కలిగిన నాయకుడన్నారు. అసమానతలను తొలగించాలని ఆయనకు తనకు వచ్చిన భూమిని పేదలకు పంచిపెట్టారన్నారు. వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పిల్లలను కూడా కనవద్దని నిర్ణయం తీసుకున్న గొప్ప త్యాగ దంపతులు లీల, సుందరయ్య దంపతులు అన్నారు. సుందరయ్య కార్మికులు, రైతులు , వ్యవసాయ కూలీలు, పేదప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని ఆయన ప్రజాప్రతినిధిగా పలు పర్యాయాలు ఎన్నికై మొట్ట మొదటి సారిగా పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికై కూడా అసెంబ్లీకి,పార్లమెంట్‌కు కూడా సైకిల్‌పై వెళ్లిన గొప్ప నిరాడంబర నాయకుడని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయని ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు ప్రభుత్వం రావాల్స్న సంక్షేమ అమలు చేస్తూ తన పరిధిలోని ప్రజల బాగోగుల కోసం పనిచేస్తూ సేవలందించాల్సిన ప్రజాప్రతినిధులు తమ పదవులను అడ్డుపెట్టుకుని రాజకీయంగా వ్యాపారాలు చేస్తూ రాజకీయాలు పెట్టుబడి వ్యాపారంగా మారుస్తూ రాజకీయ విలువలను మంటగల్పుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజానీకం చైతన్యవంతులై సుందరయ్య లాగా నిస్వార్థంగా, నిరాండంబరంగా ఉంటూ ప్రజాసేవ చేసే నాయకులకు అధికారం కట్టబెట్టాలని అప్పుడే దేశంలో అసమానతలు తొలగిపోతాయని పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు,కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు ఏలూగురి గోవిందు,మేకబోయిన శేఖర్,దండ వెంకటరెడ్డి,వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి,కొప్పుల రజిత, చిన్నపంగ నరసయ్య,వ్యకాస జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌నాయక్, సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, వివిద ప్రజా సంఘాల నాయకులు అర్వపల్లి లింగయ్య, మందడి రాంరెడ్డి, కామళ్ల లింగయ్య, దండ శ్రీనివాసరెడ్డి, నారాయణ, వీరారెడ్డి,నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, గుండాల పుల్లయ్య, బోళ్ల నాగేందర్‌రెడ్డి,రెడ్డి మోహన్‌రెడ్డి, బొమ్మిడి లక్ష్మి నారాయణ, తీగల లింగయ్య పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో సుందరయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహ,తూటి వెంకటేశం, సిఐటియు నాయకులు గుండెబోయిన శ్రీను, గుండెబోయిన రాజు, బేతాళ శ్రీను, లాలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేటలో

**ప్రజాపక్షం/ రామన్నపేట :** భూస్వామ్య పెత్తందారి అణచివేతపై కుల వివక్షత, అసమానతలపై పోరాటం చేసి తన ఆస్తిని పేదలకు పంచి సాధారణ జీవితం గడుపుతూ పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్తూ నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తూ తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయమని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్‌లు అన్నారు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి సమాజ మార్పు కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిరాడంబరంగా జీవితాన్ని గడిపిన సుందరయ్య ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** జలాల్ పూరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 199596 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని రంగాపురం సూర్య ఫంక్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్య బుద్ధులు చెప్పిన నాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలేజర్, ఉపాధ్యాయులు హనుమంత రెడ్డి, గోపాల్, పూర్వవిద్యార్థులు, చీర్ల రవీందర్ యాదవ్, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ, సురేందర్, సుధాకర్ రెడ్డి, సంతోష్ గౌడ్, పాండు గౌడ్, వెంకటేష్, మందాల కుమార్ పూర్వ విద్యార్థినులువిద్యార్థులు పాల్గొన్నారు.

## శంకర్ మృతి తీరనిలోటు

**ప్రజాపక్షం/కోదాడ :** మాధవరపు శంకర్ మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని గుడిబండలో గుండెపోటుతో మృతిచెందిన శంకర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద అయిన శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ శంకర్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని జానకీపురం గ్రామంలో చింత కల్పన బ్రెయిన్ డెడ్ అయి నిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. ఈమెకి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్‌కి తెలియజేయగా వెంటనే స్పందించి మృత దేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.10000 ఆర్థిక సహాయం చేశారు. పిల్లల ఉన్నత చదువులకు సహాయం చేస్తానని బరోసా కల్పించారు.

## తీన్మార్ మల్లన్నకు పోటీ లేరు

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్

**ప్రజాపక్షం/యాదాద్రి :** వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని తీన్మార్ మల్లన్నకు పోటీ లేరని యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ మెంబర్, టీం సభ్యులు వద్దుల సునీతతో కలిసి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులని కలిసి ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న అని, ప్రజాసేవకు ఆయన ఎంతో అవసరమని తప్పకుండా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు తీన్మార్ మల్లన్న విజయానికి కృషి చేయాలని కోరారు.

## గురువులను గౌరవించడం మన బాధ్యత

**ప్రజాపక్షం/మోటకొండూరు :** గురువులను గౌరవించడం, గురువులు, తల్లి దండ్రుల ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు వస్తాయని మోటకొండూరు మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199596 ఆర్థిక సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం బోట్ల యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, కృపాకర్ రెడ్డి, పిఈటి లక్ష్మయ్య, జనార్ధన్, పూర్ణచందర్, హాజరయ్యారు. అప్పటి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిద రంగాలలో స్థిరపడి బాల్యంలో వారి వారి నడవడికలను నేమరు వేసుకున్నారు. గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేగు చంద్రశేఖర్, రేగు నరసింహ, గిరబోయిన శ్రీశైలం, కర్ర శీను, బజ్జూరి సిద్దేశ్వర్, మార బోయిన భాస్కర్, వంగపెల్లి శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, రామడుగు రంజిత, బోడ రమణి, కొరటికంటి శ్రీదేవి, ఎండి అజీ, మస్తాన్, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులు



**ప్రజాపక్షం/మోత్కూరు :** మోత్కూరు మున్సిపల్ సుందరయ్య కాలనీలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతినీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, కామ్రేడ్ సుందరయ్య, మోత్కూరు టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, రాష్ట్ర కార్యదర్శి రాచకొండ రాములమ్మ, అంజమ్మ, అలివేల పాల్గొన్నారు.